
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

5 సిద్దిపేట
బుధవారం 2 అక్టోబరు 2024





టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



కార్పొరేషన్ల చైర్మన్ల సమావేశానికి హాజరైన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

# టీపీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన నిర్మలా జగ్గారెడ్డి

## కార్పొరేషన్ చైర్మన్ల సమావేశానికి హాజరైన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 1 : టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్‌కుమార్ గౌడ్‌ను మంగళవారం టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లో జరిగిన కార్పొరేషన్ల సమావేశానికి ముఖ్య అతిథిగా మహేష్ కుమార్‌గౌడ్ హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి పలు విషయాలను ఆయన దృష్టికితీసుకెళ్లారు. సంగారెడ్డి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నట్టు వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి మార్గదర్శనంలో, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దమోదర్ రాజనర్సింహ సూచనలతో, ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ సహకారంతో ముందుకెళ్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్‌తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టిపెట్టినట్టు నిర్మల స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ సానుకూలంగా స్పందించి పదవికి, పార్టీకి సమ న్యాయం చేయాలని సూచించారు.

# యువజనోత్సాహం

యువజన ఉత్సవంలో యువత కేరింత



## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సిద్దిపేట కల్చరల్, అక్టోబర్ 1 : యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట విపంచి కళానిలయంలో జిల్లా యువజనోత్సవాలను నిర్వహించారు. డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్(డీవైఎస్‌వో) జయదేవ్ ఆర్య, జిల్లా సెట్విన్ కో ఆర్డినేటర్ ఆమీనా, డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ మేనేజర్ వెంకటేశ్వర్‌గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎజాజ్ అహ్మద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక అంశాల్లో పోటీలను నిర్వహించారు. విద్యార్థులు చేసిన గ్రూపు, సోలో నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎజాజ్ అహ్మద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో సాంస్కృతిక పోటీల న్యాయనిర్ణేతలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రత్యేక వేషధారణలో యువతులు



సిద్దిపేటలో తంగేడు పువ్వును కొనుగోలు చేస్తున్న మహిళలు





సిద్దిపేటలో శ్రీవాణి స్కూల్ నిర్వహించిన వేడుకలకు హాజరై బతుకమ్మ ఆడుతున్న చైర్‌పర్సన్ మంజుల, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ రోజాశర్మ, మెరిడియన్‌లో బతుకమ్మ పండుగ సంబరాలు



పూలను కొనుగోలు చేస్తున్న మహిళ

# ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ..

- జిల్లాలో ముందస్తు బతుకమ్మ వేడుకలు
- పూల పండగకు సిద్ధమైన ఆడపడుచులు
- మార్కెట్లు కళకళ

ఊరూరా బతుకమ్మ సందడి ప్రారంభం అయింది. పలు విద్యాసంస్థల్లో మంగళవారమే బతుకమ్మ వేడుక నిర్వహించారు. బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో తొమ్మిది రోజుల పాటు కొనసాగే వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు ఆడపడుచులు సిద్ధమయ్యారు. గ్రామాల పరిధిలోని అటవీ ప్రాంతం నుంచి తెంపుకొచ్చిన తంగేడు, గునగ పూలను పల్లెవాసులు మంగళవారం పట్టణాల మార్కెట్లకు తీసుకొచ్చి విక్రయించారు. పూల అమ్మకాలతో మార్కెట్లు కళకళలాడాయి. సిద్దిపేట పట్టణంలో మహిళలు పూలను కొనేందుకు ఎగబడ్డారు. తంగేడు, గునగతో పాటు బంతి, చామంతి పూలకు గిరాకీ పెరిగింది. డిమాండ్ ఏర్పడడంతో అధిక ధరలకు విక్రయించారు.

\- సిద్దిపేట



క్రాంతి పాఠశాలలో రూపొందించిన ఆరోగ్య బతుకమ్మ

# ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం

- జిల్లాలో 417 కేంద్రాల ఏర్పాటు
- 4 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు సిద్ధం
- నవంబరు మొదటివారంలో ప్రారంభం

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబరు 1 : వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో కొన్నిచోట్ల వరి చేను చిరు పొట్ట దశలో.. పొట్ట దశలో ఉన్నది. ఈ నెల చివరన వరి కోతలు ప్రారంభంకానున్నాయి. వచ్చే నెలలో ఊపందుకోనుండడంతో కేంద్రాలకు ధాన్యం పోటెత్తనుంది. ఈ నేపథ్యంలో నవంబరు మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఆధ్వర్యంలో


జిల్లా వ్యాప్తంగా 417 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో 211, పీఏసీఎస్ ద్వారా 200, మెప్మా ఆధ్వర్యంలో ఆరు కొనుగోళ్ల కేంద్రాలను తెరవనున్నారు. రైతులకు టార్పాలిన్లు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులను సమకూర్చనున్నది. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 3.68 ఎకరాల్లో వరి సాగు చేయగా... 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రావచ్చని వ్యవసాయం శాఖ అంచనా వేసింది. ఇందులో మిల్లర్లు కొనుగోలు చేసేవాటితో పాటు రైతుల, స్థానిక అవసరాలకు పోనూ కొనుగోలు కేంద్రాలకు నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల వరకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. కొనుగోళ్లపై ఇప్పటికే కలెక్టర్ మనుచౌదరి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఆదేశాలు జారీ చేశారు.



ధాన్యం తూకం వేస్తున్న హమాలీలు(ఫైల్)

### గతంలో సమస్యలు ఇలా...

గతంలో కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత తీవ్రంగా వేధించింది. రైతులు రోజుల తరబడి పడిగాపులు కాచిన రోజులు ఉన్నాయి. మిల్లర్లు తాలు, ఇతర కారణాలతో సంచికి రెండు నుంచి ఐదు కేజీల ధాన్యాన్ని కోతలు విధించారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేసిన దాదాపు 15 రోజులైనా ట్యాబ్ ఎంట్రీ చేయకపోవడంతో ధాన్యం డబ్బు అకౌంట్‌లో పడేందుకు నిరీక్షించాల్సి వచ్చేది. ధాన్యం అమ్మిన నెల రోజులకు రైతుల ఖాతాలో జమయ్యాయి. 48 గంటల్లో రైతుల ఖాతాల్లో విక్రయించిన డబ్బు జమ చేస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఆలస్యం అవుతుంది. ఈసారైనా ధాన్యం కోతలు లేకుండా 48 గంటల్లో తమ ఖాతాలో డబ్బు జమ చేయాలని రైతులు కోరుతున్నారు.



### బోనస్‌పై ఆశలు

సన్నరకాలు సాగు చేస్తున్న అన్నదాతలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ వానాకాలం నుంచి మార్కెట్‌కు తీసుకొచ్చే సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో జిల్లాలో రైతాంగానికి పెద్దఎత్తున మేలు జరగనుంది. జిల్లాలో అధికంగా దొడ్డువడ్లనే సాగు చేస్తారు. దిగుబడి అధికంగా వచ్చి అమ్మకానికి సమస్య ఉండదన్న భావనే ప్రధాన కారణం. రెండేళ్లుగా సన్నాలకు అంతగా తెగుళ్లు రాకపోవడం, బోనస్ తోడవ్వడంతో ఆదాయం బాగుంటుందన్న ఆలోచనకు వచ్చారు. ఈ సీజన్‌లో జిల్లాలో 65 వేల ఎకరాల్లో సన్న రకం వరిని సాగు చేశారు. 1.60 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రానుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో అవసరాలకు పోగా కనీసం రూ.70 వేల మెట్రిక్ టన్నులను మార్కెట్‌కు తీసుకొస్తారని భావిస్తున్నారు. దాదాపు రూ.35 కోట్ల ఆదాయం బోనస్ రూపంలో అదనంగా జిల్లా రైతులకు సమకూరనుందని అంచనా.

# బ్రహ్మోత్సవాల నాటికి పూర్తయ్యేనా?

- కొనసాగుతున్న మల్లన్న రైల్వే హాల్ట్‌స్టేషన్ పనులు
- కానరాని పర్యవేక్షణ.. నాణ్యతపై అనుమానాలు

చేర్యాల, అక్టోబరు 1 : కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్‌లో భాగంగా కొమురవెల్లి శివారులో మల్లన్న రైల్వేహాల్ట్‌స్టేషన్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. కొద్దిరోజుల క్రితం ప్లాట్‌ఫాం, కార్యాలయ భవనం పనులు ప్రారంభించారు. దీంతో బుకింగ్ కార్యాలయ, వెయిటింగ్‌హాల్ భవనం స్లాబ్ నిర్మాణ దశలో ఉంది. ప్లాట్‌ఫాం, అప్రోచ్ రోడ్డు పనులను కొనసాగిస్తున్నారు. కొమురవెల్లి మీదుగా రైల్వేలైన్ వెళ్లినా స్టేషన్ జాబితాలో కొమురవెల్లిని చేర్చకపోవడంతో ఎన్నో ఆందోళనలు, మరెన్నో వినతుల నడుమ హాల్ట్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. స్కిప్పర్ జోన్‌లో ఉన్నందున ఎదురైన సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ ఎట్టకేలకు రైల్వేబోర్డు అనుమతి ఇవ్వడంతో కదలిక వచ్చింది. దీంతో మనోహరాబాద్ నుండి 55వ మైలురాయి, సిద్దిపేట నుంచి 21వ మైలురాయి ప్రదేశమైన కొమురవెల్లి శివారులో హాల్ట్‌స్టేషన్ నిర్మాణానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ గత ఫిబ్రవరి 15వ తేదీన రైల్వేశాఖ ఉన్నతాధికారులతో కలిసి భూమిపూజ చేశారు. వచ్చే డిసెంబరులో ప్రారంభం కానున్న కొమురవెల్లి మల్లన్న జాతర నాటికి స్టేషన్ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కానీ నెలలు గడిచినా పనులు ప్రారంభించడంలో నిర్లక్ష్యం వహించిన విషయమై 'ఆంధ్రజ్యోతి'లో కథనాలను ప్రచురితం చేసింది. కొద్దిరోజులక్రితం రైల్వేశాఖ ఉన్నతాధికారులు పనులకు శ్రీకారం చుట్టడంతో వివిధ దశలలో కొనసాగుతున్నాయి.

### డస్ట్‌తో నిర్మాణం

నిర్మాణం పనుల్లో ఇసుకను సమపాళ్లలో వినియోగించకుండా డస్ట్‌ను వాడుతుంటడంతో నాణ్యత, ప్రమాణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాల్సి ఉన్నా అప్పుడప్పుడు వచ్చి వెళుతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. రైల్వేస్టేషన్ మాదిరిగానే హాల్ట్‌స్టేషన్‌లోనూ వసతులు కల్పించనున్నారు. స్టేషన్ కార్యకలాపాల నిర్వహణకు అనుగుణమైన స్టేషన్ భవనం, ప్రయాణీకుల కోసం హైలెవల్ ప్లాట్‌ఫామ్, వెయిటింగ్ హాల్‌షెడ్, షెల్టర్, అప్రోచ్‌డ్ రోడ్, నీటి సరఫరా తదితర వసతులన్నీ సమకూరనున్నాయి. కానీ రైల్వేశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణాలోపంతో పనుల్లో జాప్యం వహిస్తుండటంతో హాల్ట్‌స్టేషన్‌ను డిసెంబరు నెలాఖరులో జరిగే మల్లన్న కల్యాణ ం నాటికి గానీ, జనవరిలో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల సమయానికి పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకుస్తారా లేదా అన్న విషయమై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



స్లాబ్ దశలో హాల్ట్ నిర్మాణం

# సెలవులొచ్చాయి.. బస్సులు నిండాయి

- ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్లు
- పండుగకు 500 ప్రత్యేక బస్సులు
- ఆర్టీసీ ప్రత్యేక కార్యాచరణ

7



సిద్దిపేట బస్టాండ్‌లో రద్దీ


# అత్యాచార ఘటనపై గవర్నర్ దత్తాత్రేయ విచారం

చేర్యాల, అక్టోబరు 1 : కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామానికి చెందిన పదేళ్ల బాలికపై ఇంటిఎదురుగా నివసించే డ్రైవర్ అత్యాచారం జరిపిన విషయమై హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ విచారం వ్యక్తంచేశారు. సోమవారం సిద్దిపేట సీపీ అనురాధతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. బాధిత బాలికకు పునరావాస ఏర్పాట్లు చేపట్టడంతో పాటు కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారదర్శకంగా విచారణ చేపట్టి నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. సీపీ అనూరాధ బాలిక ఉన్నత చదువుకోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### బీఆర్ఎస్ నేతలు స్పందించకపోవడం సిగ్గుచేటు

సిద్దిపేట జిల్లాలోని మారుమూల గ్రామంలో జరిగిన అత్యాచార ఘటనపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు స్పందించకపోవడం సిగ్గుచేటని, కేటీఆర్ ట్విటర్ ఎందుకు మూగబోయిందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన గ్రామాన్ని సందర్శించి బాధితురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. బాధితురాలికి న్యాయం చేసేంత వరకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. అనంతరం బీజేపీ ధార్మిక పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, సినీ నటి కరాటే కల్యాణి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.

# DEVARA THANDAVAM




**సుదర్శన్** 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
**11.00,2.30,6.15,9.45**

**సంధ్య** 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
**11.00,2.30,6.00,9.30**

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10,2.55,3.20,3.50,4.10,6.15,6.20,6.25,6.45,7.10,9.40,10.15,10.25,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00,8.20,8.40,8.55,11.35,11.55,12.15,3.10,3.30,3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,8.10,8.30,8.35,8.50,9.35,9.50,11.25,11.45,12.05,12.25,3.00,3.20,3.40,4.00,6.35,6.55,7.15,7.35,10.10,10.30,10.50,11.00,11.10 4DX: 9.00,12.20,3.40,7.00,10.20
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 8.00,9.25,11.35,3.10,4.00,6.45,7.35,10.20,11.10
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 8.00,8.20,8.40,9.00,9.25,11.35,11.55,12.15,3.10,3.30,3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 8.00,8.10,8.20,8.30,8.40,9.50,11.35,11.55,12.05,12.15,3.10,3.40,3.50,6.45,7.15,7.15,7.25,10.20,10.50,11.00
PVR వికాస్ - హైటెక్‌సిటీ 8.00,8.20,8.40,11.35,11.55,12.15,3.10,3.30,6.45,7.05,7.30,10.20,10.40,11.05
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 8.00,8.20,8.30,8.40,10.20,11.35,11.55,12.15,3.10,3.30,3.50,6.45,7.05,7.25,10.20,10.30,10.40,11.00 4DX: 9.00,12.20,3.40,7.00,10.20
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 8.00,8.20,8.40,9.10,10.15,11.35,11.55,12.15,3.10,3.30,3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 8.00,8.20,9.50,11.35,11.55,3.10,3.30,4.25,6.45,7.05,10.20,10.40,11.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 8.00,8.20,8.40,9.05,11.35,11.55,12.15,3.10,3.30,3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 8.00,8.20,9.50,11.35,11.55,3.10,3.30,4.25,6.45,7.05,10.20,10.40,11.00
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 8.00,8.20,8.40,9.30,11.35,11.55,12.15,3.10,3.30,3.50,6.45,7.00,7.25,10.20,10.40,11.00
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 8.00,8.20,9.40,11.30,12.00,3.00,3.30,6.40,7.05,10.15,10.40
NOX జివిఎస్‌ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
NOX సెలెక్ట్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30,11.00 హిందీ: 9.00,6.55,10.40
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 8.00,8.40,9.10,10.45,11.45,12.15,2.20,3.20,3.50,5.55,6.55,7.25,9.30,10.20,10.30,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 8.00,8.30,9.30,11.30,12.00,3.00,3.30,3.55,6.30,7.00,7.40,10.00,10.30,10.45,11.10
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 8.00,8.30,9.30,9.45,11.30,12.00,12.45,1.00,1.00,3.00,3.30,6.30,7.00,7.30,10.00,10.30,10.55,11.00
మంత్రామాల్ - అత్తాపూర్ 8.00,8.30,9.45,10.00,11.30,12.00,1.00,3.00,3.30,3.30,6.30,7.00,7.45,10.00,10.30
సుధా - శాలిబండ 8.30,9.00,9.30,12.00,12.30,1.00,3.30,4.00,4.30,7.00,7.30,7.35,10.30,11.00
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 8.00,8.30,9.20,9.45,10.30,11.30,12.00,1.15,3.00,3.30,3.35,5.10,6.30,7.00,7.45,10.00,10.30,10.45,11.10,11.15
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 8.45,9.00,9.10,9.15,12.00,12.20,12.30,3.20,3.45,4.00,7.00,7.10,7.20,10.00,10.25,10.30,10.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 9.00,9.10,9.20,9.45,12.20,12.30,12.40,3.40,3.50,4.00,4.10,7.10,7.20,7.30,10.20,10.30,10.40,10.50
సినీ ప్లానెట్ - కొంపల్లి 9.00,9.10,9.20,12.20,12.30,12.40,3.40,3.50,4.00,7.00,7.10,7.20,10.20,10.30,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 9.00,9.10,9.20,9.45,12.20,12.30,12.40,1.00,3.40,3.50,4.00,7.10,7.20,7.30,7.40,10.20,10.30,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 9.00,9.15,12.30,12.45,3.50,4.00,7.15,7.30,10.30,10.45
ఏంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 9.00,9.10,9.20,12.20,12.30,12.40,3.40,3.50,4.00,7.00,7.20,10.20,10.30,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 9.00,9.10,9.20,12.20,12.30,12.40,3.40,3.50,7.00,7.10,7.20,10.20,10.30,10.40
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీటౌన్ - మియాపూర్ 8.20,10.00,11.50,3.20,4.20,6.50,7.50,10.20,11.20
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 8.20,10.00,11.50,3.20,4.20,6.50,7.50,10.20,11.20
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.10,9.20,12.35,12.45,4.00,4.10,7.25,7.35,10.50,11.00
మూవీటైమ్ - అమీర్‌పేట 8.00,8.30,9.00,9.30,11.30,12.00,12.30,1.00,3.00,3.30,4.00,4.30,6.30,7.00,7.30,10.00,10.30,11.00,11.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 7.30,8.00,8.30,9.00,9.30,11.00,11.30,12.00,12.30,2.30,3.00,3.30,4.00,4.30,6.30,7.00,7.30,9.00,10.00,10.30,11.00,11.30,12.00
ప్రైమ్ మాల్ - సనత్‌నగర్ 7.30,8.00,9.00,11.00,11.30,12.30,2.30,3.00,4.00,6.30,7.30,9.00,10.00,11.00
టివోలి - సికింద్రాబాద్ 8.00,8.30,11.30,12.00,3.00,3.30,6.40,7.10,10.20,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 9.15,11.00,12.35,2.30,4.00,6.10,7.25,9.50,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 7.00,7.15,11.00,2.00,2.15,6.15,9.15,9.30
షో షెహెన్‌షా - చింతల్ 7.00,7.15,11.00,2.00,2.15,6.15,9.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 7.00,7.15,7.30,11.00,11.15,11.30,2.30,2.45,6.00,6.15,6.30,9.15,9.30,9.45
మూవీమ్యాక్స్ - ఎవోలాని 8.15,8.45,9.15,10.00,11.45,12.15,12.45,1.45,3.20,3.45,4.15,4.30,6.50,7.15,7.45,10.20,10.45,11.00,11.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 9.00,9.10,9.20,9.45,12.20,12.30,12.40,3.40,3.50,4.00,4.10,7.20,7.30,7.40,10.20,10.30,10.40,10.50
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 8.30,8.35,8.40,8.45,9.00,12.00,12.10,12.15,12.20,12.30,3.40,3.50,3.55,3.55,3.55,7.30,7.30,7.35,7.35,10.50,11.05,11.05,11.10

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.20,2.30,6.20,10.00
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50,6.30,6.35,10.10,10.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30
అంబలి ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.30,6.15,9.45
తాక్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30
సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15
వర్తిక 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30
విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
మెట్రో 70 ఎంఎం - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీ కృష్ణ 70 ఎంఎం - బియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
రాఘవేంద్ర 70 - జీజీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
శెట్టి సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ 11.30,6.30,10.00
సాయిరాజా ఎ/సి - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
NOX సెలెక్ట్ సత్య - కవాడిగూడ 9.00,7.05,10.40
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 9.30,6.55,10.30
మంత్రామాల్ - అత్తాపూర్ 1.15,4.00,7.30,10.30
సుధా - శాలిబండ 1.05,4.15,7.00,7.40,8.05,11.05,11.10
మూవీటైమ్ - అమీర్‌పేట 1.15pm
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.50,11.20
సినీమ్యాక్స్ 70 - జహీరాబాద్
నటరాజ్ 70 - నిజామాబాద్
మహేశ్వరి 70 - ఆదిలాబాద్

# MASS JATHARA




**వరంగల్**
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్‌2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్
దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
భారతీయ - వర్ధన్నపేట్
శారద క.మం - కమలాపూర్
వెంకటేశ్వర - ఏటూరినగరం

**ఖమ్మం**
శ్రీతిరుమల - ఖమ్మం
వినోదా ఎ/సి - ఖమ్మం
సాయిరాం - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మీనరసింహ - ఎన్కూర్
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

**కరీంనగర్**
మమత - కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
దుర్గ క.మం - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని

లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయకల్

**నిజామాబాద్**
లలిత మహల్ - నిజామాబాద్
విజయ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

**మహబూబ్‌నగర్**
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్
వనయాంబ - ముక్తిపాడ్

**నల్గొండ**
నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్

మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

**ఆదిలాబాద్**
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జన్నారం
శ్రీనివాస్ - చెన్నూర్
పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్

**మెదక్**
సినీమ్యాక్స్ 70 - మెదక్
బాలాజీ - సిద్దిపేట
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
రుక్మిణి - సంగారెడ్డి
నటరాజ్ - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

**రంగారెడ్డి**
తిరుమల - తాండూరు
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ల
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

**రాయచూర్**
పద్మనాభ - రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మిరాజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శివ 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ్
విజయ్ ఎ/సి - మస్కి
S.A టాకీస్ - పొట్నల్
మారుతి ఎ/సి - కుస్టగి
అపర్ణ 70 - మాన్వి
ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్
నంది 70 - కనకగిరి

## ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల




SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

## ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల




SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

## BLOCKBUSTER HIT నేడే చూడండి




**దేవి** 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
**11.00,2.30,6.00,9.30**

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30
వెంకటరమణపద్మావతి - కాచిగూడ (150-100/-50/-) 3.00pm
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తాక్లూరి 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ (235/- 175/- 150/- 50/-) 2.45pm
స్వప్న - కాటెదాన్ 2.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm
NOX జివిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm
NOX సెలెక్ట్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00

**వరంగల్**
**ఖమ్మం**
**నిజామాబాద్**
**కరీంనగర్**
**మహబూబ్‌నగర్**
**ఆదిలాబాద్**
**మెదక్**
**నల్గొండ**
**రంగారెడ్డి**
**రాయచూర్**

GLOBAL CINEMAS RELEASE

## రేపే బ్రహ్మాండమైన విడుదల




**సంధ్య** 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
**11.00,2.00,6.00,9.00**

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR వికాస్ - హైటెక్‌సిటీ
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జివిఎస్‌ఎమ్ - మదీనగూడ
NOX సెలెక్ట్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షో షెహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - ఎవోలాని
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR ఎస్‌2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్
GHR కాంప్లెక్స్ - కోదాడ
PVR సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
తిరందాజ్ - కరీంనగర్
తిరుమల - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట్
దుర్గ క.మం - జగిత్యాల

BGM STUDIO RELEASE

## ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

## ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల




**సంధ్య** 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR వికాస్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్‌2 నోవు - మల్లాపూర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జివిఎస్‌ఎమ్ - మదీనగూడ
NOX సెలెక్ట్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షో షెహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - ఎవోలాని
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
వెంకటరామ - వరంగల్
PVR వేణుమాల్ - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి
రామ 70ఎంఎం - వనపర్తి
పూర్ణిమ - రాయచూర్
అమర్ ఎ/సి - గంగావతి
కనకదుర్గ - గంగావతి

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739


సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ


జనంతో రద్దీగా మారిన సిద్దిపేట బస్టాండ్



దసరా సెలవులు రావడంతో సామగ్రితో ఇంటిబాట పట్టిన విద్యార్థులు

# సెలవులొచ్చాయి.. బస్సులు నిండాయి

## సంగారెడ్డి, సిద్దిపేట బస్టాండ్లు కిటకిట..

**స్కూళ్లకు సెలవులు..**

**సొంతూళ్లకు విద్యార్థులు పయనం**

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 1 : ప్రయాణికులతో సంగారెడ్డిలోని ఆర్టీసీ బస్టాండ్లు కిక్కిరిశాయి. దసరా సెలవులు రావడంతో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించడంతో ఫలితంగా బస్టాండ్‌లు రద్దీ నెలకొన్నది. మరో వైపు తమ ఊరి బస్సు ఎప్పుడొస్తుందా అంటూ ప్రయాణికులు ఎదురుచూడటం, బస్సు రాగానే తమ సామగ్రితో ఎగబడి ఎక్కడం ఇక్కడ కనిపించింది. రద్దీ కారణంగా కొందరు ప్రయాణికులు సీటు దక్కించుకునేందుకు కిటికీ ల్లోంచి ఎక్కేందుకు తీవ్రంగా శ్రమించారు.



### దసరా పండుగకు 500 ప్రత్యేక బస్సులు

దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. ఈ నెల 2 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు నడపనున్నారు. మెదక్ రీజియన్ వ్యాప్తంగా సుమారు 500 బస్సులు అదనంగా తిప్పనున్నారు. రీజియన్‌లోని ఎనిమిది డిపోల నుంచి వివిధ ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు. ఈ నెల 2 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు పాఠశాలలు, 6 వ తేదీ నుంచి 13 వ తేదీ వరకు కళాశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రయాణికులు తమ సొంత ఊళ్లకు వెళ్లేందుకు వీలుగా ఆర్టీసీ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా మెదక్ డిపో నుంచి 79 బస్సులు, నారాయణఖేడ్ డిపో నుంచి 55 బస్సులు, నర్సాపూర్ డిపో నుంచి 97 బస్సులు, సంగారెడ్డి డిపో నుంచి 72 బస్సులు, జహీరాబాద్ డిపో నుంచి 86 బస్సులు, సిద్దిపేట డిపో నుంచి 59 బస్సులు, గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ డిపో నుంచి 39 బస్సులు, దుబ్బాక నుంచి 13 బస్సులు అదనంగా తిప్పనున్నారు. ప్రయాణికుల రద్దీకనుగుణంగా బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.




### పండుగకు ఊరెళ్తున్నారా.. జర భద్రం

మెదక్ అర్బన్, అక్టోబరు 1: దసరా పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లేవారికి జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి పలు సూచనలు చేశారు. తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చోరీల నియంత్రణకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలన్నారు. పక్కటి ఇంటికి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నారు. ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం, వాటికి ఇంటర్నెట్ అనుసంధానం చేసి మొబైల్ ద్వారా ఇంటిని పర్యవేక్షించుకోవాలన్నారు. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చున్నారు.


సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

## గోడ కూలి రైతు మృతి

● వర్షాలకు నానడంతో ప్రమాదం


నర్సింహులు(ఫైల్)

తూప్రాన్, అక్టోబరు 1: గోడ కూలి రైతు మృతిచెందాడు. తూప్రాన్ ఎస్ఐ శివానందం వివరాల ప్రకారం.. తూప్రాన్ మండలం మల్కాపూర్‌కు చెందిన కొంతం నర్సింహులు(58)కు చెందిన మరుగుదొడ్డి నుంచి నీరు వెళ్లకపోవడంతో మరమ్మతులు చేసేందుకు నిర్ణయించాడు. సోమవారం రాత్రి మరమ్మతులు చేస్తుండగా వర్షానికి తడిసి దెబ్బతిన్న మరుగుదొడ్డి గోడ కూలి నర్సింహులపై పడింది. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం తూప్రాన్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి సోదరుడు శివులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## జీవితంపై విరక్తితో ఒకరి ఆత్మహత్య


గాదె నర్సింహులు (ఫైల్)

కౌడిపల్లి, అక్టోబరు 1: జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి మంగళవారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కౌడిపల్లి మండలం పాంపల్లి గ్రామానికి చెందిన గాదె నర్సింహులు(30)కి మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన పైస మౌనికతో 2010లో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. నర్సింహులు మద్యం సేవించి మౌనికను కొడుతుండడంతో ఆమె ఆరునెలల క్రితం పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. జీవితంపై విరక్తి చెందిన నర్సింహులు మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రంజిత్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

జోగిపేట, అక్టోబరు 1: కట్టె కోతమిషన్ (సామిల్)లో పనిచేసే సూపర్‌వైజర్ విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా జోగిపేట మండలంలోని అన్నాసాగర్‌లో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్రంకి నర్సింహులు (28) అదే గ్రామంలోని కట్టెకోత మిషన్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఫోన్ మాట్లాడుతూ పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్తింగ్ వైర్‌ను పట్టుకున్నాడు. దీంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కన్న కూతురిని కడతేర్చిన తండ్రికి జీవిత ఖైదు

సంగారెడ్డి క్రైం, అక్టోబరు 1 : కన్న కూతురిని కడతేర్చిన తండ్రికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.భవానీ చంద్ర మంగళవారం తీర్పు చెప్పారు. జిల్లా ఎస్పీ రూపేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా గిరట్‌పల్లి గ్రామ పంచాయతీలోని జాంబాపూర్ తండాకు చెందిన కాట్రోత్ రవి నాయక్ తన భార్య చనిపోవడంతో రెండవ భార్యతో సదాశివపేట మండలం ఆత్మకూర్‌లో నివాసముండేవాడు. మొదటి భార్య కూతురు రేణుక (19) నవాబుపేటలోని కస్తూర్బా పాఠశాలలో చదువుతోంది. నాలుగు సంవత్సరాల క్రితం ఆమె ఆరోగ్యం బాగా లేనందున చికిత్స నిమిత్తం సదాశివపేటకు తీసుకువచ్చాడు. తిరిగి వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో గొంతు నులిమి హత్య చేసి, జ్వరంతో చనిపోయిందని నమ్మించే ప్రయత్నం చేశాడు. కానీ, అనుమానం వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరపగా, హత్యగా తేలింది. కేసు పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం నేరం రుజువు కావడంతో దోషి కాట్రోత్ రవి నాయక్ (41)కు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు.

## తాళం వేసిన ఇళ్లలో చోరీలు

● ఒకేరోజు రెండు ఇళ్లలో దొంగతనాలు


దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట, అక్టోబరు 1: తాళం వేసిన రెండు ఇళ్ల తాళాలు పగులగొట్టిన దుండగులు నగలు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నిజాంపేట గ్రామానికి చెందిన రేగుల ఎల్లవ్వ, పంపురి స్వరూప తమ ఇళ్లకు తాళాలు వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగొచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉన్నది. వెంటనే పోలీసులకు సమాచారమందించారు. ఈ రెండిళ్లలో 20 తులాల వెండి, రెండున్నర తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు అపహరించారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు చేర్యాల విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

చేర్యాల, అక్టోబరు 1: చేర్యాల మండలంలోని నాగపురి, ముస్త్యాల జడ్పీఎస్ఎస్‌తో పాటు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల హుస్నాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సెలెక్షన్స్‌లో బాలికల విభాగంలో చేర్యాల మండలం నాగపురి జడ్పీఎస్ఎస్‌కు చెందిన డి.హారిక, జి.స్వాతి, బాలుర విభాగంలో టి.బాలు, ముస్త్యాల జడ్పీఎస్ఎస్‌కు చెందిన ఎండీ.జావేద్ గోల్ కీపర్లుగా ఎంపికయ్యారు. అలాగే పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన హిమచంద్ర, ప్రజంటేషన్‌కు చెందిన ప్రీతి, నాగచైతన్యలు ఉమ్మడి మెదక్ జిల్లా అండర్-17 జట్టుకు ఎంపికయ్యారు. నారాయణపేట జిల్లా కోస్గిలో నేటి నుంచి 5 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు తరఫున పాల్గొననుండటంతో ఎంఈవో రచ్చ కిష్టయ్య, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పీడీ రఫత్, కృష్ణవేణి కరస్పాండెంట్ దేవేందర్‌రెడ్డి అభినందించారు.

## రెజ్లింగ్‌లో విద్యార్థులకు బంగారు పతకాలు


రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాయ్

కంగ్టి, అక్టోబరు 1: నిజాంపేట్‌లో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రెజ్లింగ్ పోటీల్లో మండల కేంద్రమైన కంగ్టిలోని ఎస్టీ బాలుర గురుకుల విద్యాలయం విద్యార్థులు, బంగారు, వెండి పతకాలు సాధించారు. అండర్-17 విభాగంలో పి.దినేష్(51 కిలోలు) బంగారు, అండర్-14 విభాగంలో ఆర్.గణేష్ బంగారు, పి.పవన్ సిల్వర్ పతకాన్ని దక్కించుకున్నారు. రెజ్లింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నారాయణపేట జిల్లా ధన్వాడలో జరిగే రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారని గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రాయ్ తెలిపారు.

## అత్యాచార నిందితుడిని శిక్షించాలి


చేర్యాలలో రాస్తారోకో చేస్తున్న కురుమ యువచైతన్య సమితి నాయకులు

చేర్యాల, అక్టోబరు 1: కొమురవెల్లి మండలంలోని ఓ గ్రామంలో బాలికపై అత్యాచారం జరిపిన నిందితుడిని బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేయాలని కురుమ యువచైతన్య సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ విషయమై చేర్యాలలో జనగామ-సిద్దిపేట జాతీయ రహదారిపై గాంధీచౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నరసింహ మాట్లాడారు. అభం శుభం తెలియని బాలికపై లైంగికదాడి జరిపిన నిందితుడిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా యుద్ధప్రాతిపదికన విచారణ చేపట్టాలన్నారు. లేని యెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు జోక్యం చేసుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించుకున్నారు. అనంతరం బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మీస సత్యనారాయణ, అందె బీరయ్య, మల్లేశం, ఓరుగంటి శంకర్, రాజ్‌కుమార్, అందె అశోక్ పాల్గొన్నారు.

## బొటన వేలిపై మహాత్మాగాంధీ చిత్రపటం


బొటన వేలిపై గాంధీ చిత్రపటం వేసిన శ్రీనివాస్‌చారి

పెద్దశంకరంపేట, అక్టోబరు 1: గాంధీ జయంతిని పురస్కరించుకుని పెద్దశంకరంపేటకు చెందిన సూక్ష్మ కళాకారుడు అవుసుల శ్రీనివాస్‌చారి తన బొటన వేలిపై డ్రాయింగ్ కలర్ పెన్సిల్‌తో మహాత్మాగాంధీ చిత్రపటాన్ని గీశాడు. అలాగే కింద సూక్ష్మ రూపంలో జాతీయ జెండాలు రూపొందించాడు. గతంలో సైతం పలు సూక్ష్మ రూపంలో కళాఖండాలను తయారు చేసి అందరి మండలాలను పొందుతున్నాడు. పలువురు సూక్ష్మరూపంలో ఇలాంటివి తయారు చేస్తున్నందున శ్రీనివాస్ చారిని అభినందిస్తున్నారు.

## సంస్కారం లేకుండా మాట్లాడితే ఊరుకోం

● మాజీ మున్సిపల్ చైర్మన్‌పై చైర్‌పర్సన్ ఘాటు వ్యాఖ్యలు


తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ

తూప్రాన్, అక్టోబరు 1: మహిళా చైర్‌పర్సన్ అయిన తనపై సంస్కారం లేకుండా మరోసారి మాట్లాడితే ఊరుకోమని మున్సిపల్ చైర్‌పర్సన్ మామిండ్ల జ్యోతికృష్ణ హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మాజీ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్ ఆరోపణలపై మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మహిళా చైర్‌పర్సన్ అయిన తనపై సంస్కారం లేకుండా మాట్లాడారన్నారు. సమావేశానికి హాజరయ్యేందుకు వస్తుంటే అర్థాంతరంగా ముగించి వెళ్లిపోయారంటూ చేసిన ఆరోపణలు ఖండించారు. 11 గంటలకు సమావేశమంటూ ఎజెండా పంపిస్తే ప్రజలపై ప్రేమ ఉంటే ఎందుకు రాలేదన్నారు. సమస్యలపై చర్చించేందుకు వస్తుంటే తామేమన్న అడ్డుకున్నామా? హాజరయ్యేందుకు 11 గంటలకే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అంశాలు చర్చించిన తర్వాతే సమావేశం ముగించామన్నారు. మహిళా సభ్యులను సమావేశానికి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఆయన హయాంలో కనీసం ఎజెండాలోని అంశాలు చర్చింకుడానే సమావేశం నిర్వహించారన్నారు.

## పరిశ్రమ నుంచి మా గ్రామాన్ని కాపాడండి

● మెదక్ కలెక్టర్‌కు రంగాయపల్లి గ్రామస్థుల వినతి


కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు

మనోహరాబాద్, అక్టోబరు 1: ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ నుంచి గ్రామాన్ని కాపాడాలని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయపల్లి గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు. మంగళవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 2004లో ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేశారన్నారు. గతంలో కొద్దిమేర ఉన్న పరిశ్రమ ప్రస్తుతం 25 ఎకరాలకు విస్తరించిందన్నారు. పరిశ్రమ గ్రామాన్ని ఆనుకుని ఉండడంతో రాత్రివేళల్లో శబ్దాలు, దుమ్ము, ధూళిని ఇష్టానుసారంగా వదులుతున్నారని చెప్పారు. ఈ విషయమై సోమవారం పరిశ్రమ ఎదుట ఆందోళన కూడా చేశామని పేర్కొన్నారు. ఈ పరిశ్రమలో ప్రస్తుతం 30 టన్నుల బట్టీ ఉండగా.. అధిక ఉత్పత్తి కోసం 200 టన్నుల బట్టీని నిర్మిస్తున్నారన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని మా గ్రామాన్ని కాపాడాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చందర్‌గౌడ్, వెంకటేష్, శ్రీశైలం, మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## వీరపాండ్య కట్ట బ్రహ్మన ధైర్య సాహసాలు స్ఫూర్తి

కాంగ్రెస్ నేత నీలం మధుముదిరాజ్

పటాన్‌చెరు రూరల్, అక్టోబరు 1: బ్రిటీష్ పాలకుల అరాచకాలను ఎదిరించి వారి నియంతృత్వంపై కత్తి దూసిన మహాయోధుడు వీరపాండ్య కట్ట బ్రహ్మన అని కాంగ్రెస్ నేత నీలం మధుముదిరాజ్ తెలిపారు. జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలం తుర్తిలో ముదిరాజ్ యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీరపాండ్య కట్ట బ్రహ్మన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధుకు నిర్వాహకులు చాపల వల, మంగళహారతులతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అరాచకాలను, పన్ను వసూళ్లను ఎదిరించిన మహావీరుడు కట్ట బ్రహ్మన అని కొనియాడారు. మొదటి ఇంగ్లిష్ సైన్యాధిపతి అలాన్ దొర పెద్ద సైన్యంతో కోటపై యుద్ధానికి వస్తే వారిని తరిమికొట్టి ఓడించిన ఘనత వీర పాండ్య సొంతమన్నారు. అలాంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని నేటితరం యువత ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ నాయకులు పిట్టల వంశీ, నేమురి నరేష్, కథలాపూర్ ముదిరాజ్ మండలాధ్యక్షుడు నర్సయ్యపల్లి మధు, మాజీ సర్పంచ్ కొలకాని శేఖర్, మక్కం గంగబుమయ్య, అంజనేయులు, మక్కం భాస్కర్, పిసారి సురేష్, లక్ష్మణ్, రాజేష్, మునిరాజ్, యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నీలం మధు ముదిరాజ్

## మాంసం దుకాణాల వద్ద రద్దీ

● ముందస్తుగానే పెద్దల అమావాస్య

నారాయణఖేడ్, అక్టోబరు 1: పెద్దల అమావాస్య(మహాలయ అమావాస్య), గాంధీ జయంతి సైతం ఈనెల 2న ఉండడంతో బుధవారం మాంసం, మద్యం దుకాణాలను మూసివేయనున్నారు. దీంతో మంగళవారమే పెద్దల అమావాస్యను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు మాంసం, మద్యం దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. ఇదిలా ఉండగా మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఖేడ్ మున్సిపల్ పరిధిలో అన్నిరకాల మాంసం దుకాణాలను మూసి ఉంచాలని మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ మంగళవారం నోటీసులు జారీచేశారు. ఎవరైనా దుకాణాలు తెరిచి మాంసం విక్రయాలు కొనసాగిస్తే చర్యలు తప్పవని నోటీసుల్లో స్పష్టం చేశారు. మున్సిపల్ సిబ్బంది దుకాణాలకు వెళ్లే యజమానులకు నోటీసులను అందజేశారు.


ఖేడ్‌లో మాంసం దుకాణాల వద్ద జనాలు

## 'గీతం'లో స్వచ్ఛభారత్

పటాన్‌చెరు రూరల్, అక్టోబరు 1: హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం స్వచ్ఛభారత్ అభియాన్ నిర్వహించారు. స్వచ్ఛభారత్ పదో వార్షికోత్సవంలో భాగంగా గీతం ఆతిథ్య(హాస్పిటాలిటీ) విభాగం నేతృత్వంలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) యూనిట్, పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛతా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్.రావు ప్రసంగంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. స్వచ్ఛ భారత్ అభియాన్ పరిశుభ్రత మాత్రమే కాదని, ప్రతీఒక్కరి బాధ్యత అని సూచించారు. పరిశుభ్రత ప్రతిజ్ఞ తర్వాత గీతం ప్రాంగణ పరిసరాల్లోని రోడ్లు, పార్కులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రపరిచారు. కోర్ ఇంజనీరింగ్ డీన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్‌వర్మ, ఆతిథ్య విభాగం డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్ స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న వాలంటీర్లు, విద్యార్థులను అభినందించారు.


స్వచ్ఛభారత్‌లో గీతం విద్యార్థులు, సిబ్బంది


పెద్దశంకరంపేటలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఏఈవోలు

## డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహణ కష్టం

● పలు మండలాల్లో నల్ల బ్యాడ్జీలతో ఏఈవోల నిరసన

వెల్దుర్తి/తూప్రాన్/మాసాయిపేట/పెద్దశంకరంపేట/చేగుంట, అక్టోబరు 1: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహణ కష్టతరమని, డీసీఎస్ సర్వే నిర్వహణకు గ్రామస్థాయిలో సహాయకులను నియమించాలని వ్యవసాయశాఖ విస్తీర్ణ అధికారులు డిమాండ్ చేశారు. మంగళవారం వెల్దుర్తి, తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి, మాసాయిపేట, పెద్దశంకరంపేట, చేగుంట రైతువేదికల్లో మంగళవారం నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌కు ఆయా మండలాల్లోని ఏఈవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరయ్యారు. రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి డిజిటల్ క్రాప్ సర్వేలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లెన్స్ ఆధారంగా ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా తెలంగాణలో అమలుచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏఈవోలు కోరారు.


వెల్దుర్తి రైతువేదికలో జరుగుతున్న రైతునేస్తం వీడియో సమావేశానికి నల్లబ్యాడ్జీలతో హాజరైన ఏఈవోలు

## రేపటి నుంచే ఓపెన్ స్కూల్ పరీక్షలు

● ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖ

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 1: జిల్లాలో ఈ నెల 3 నుంచి ప్రారంభమయ్యే ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 9వ తేదీవరకు జరిగే ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన కేంద్రాలు, సిబ్బందిని నియమించారు. ఎస్ఎస్‌సీ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు పరీక్ష జరగనున్నది. సంగారెడ్డిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష జరగనున్నది. 319 మంది పదో తరగతి, 733 మంది ఇంటర్మీడియట్ పరీక్ష రాయనున్నారు. రెగ్యులర్ పరీక్షలతో సమానంలో ఓపెన్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అభ్యాసకులు తగు సూచనలు పాటించాల్సి ఉంటుంది. గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని, 5 నిమిషాల తర్వాత లోనికి అనుమతించరని, ఎలాంటి నిషేధిత మెటీరియల్స్ హాల్‌లోకి అనుమతించరని డీఈవో వెంకటేశ్వర్లు, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి తెలిపారు. సమాచారం కోసం 08455-276434, 8008403635 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

# ముందస్తు సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన పూల పండుగ బతుకమ్మ సంబరం మొదలైంది. విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించటంతో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.

\- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్




సిద్దిపేట కల్చరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు




సిద్దిపేట కల్చరల్: కాకతీయ టెక్నో స్కూల్లో బతుకమ్మ దగ్గర ఆడుతున్న విద్యార్థినులు



హుస్నాబాద్‌రూరల్: సీవీ రామన్ హైస్కూల్‌లో బతుకమ్మను తీసుకెళ్తున్న విద్యార్థినులు

సిద్దిపేట కల్చరల్, అక్టోబరు 1: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో మహిళా సాధికారత విభాగం, ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

సిద్దిపేట పట్టణంలోని శ్రీవాణి విద్యాలయం సంస్థల ఆధ్వర్యంలో రంగనాయక సాగర్ వద్ద, భారత్ నగర్ లోని పాఠశాల వద్ద రెండు చోట్ల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు పాల్గొన్నారు.

పట్టణంలోని మెరిడియన్ స్కూలు రెండు బ్రాంచుల్లో బతుకమ్మ, దసరా పండుగ సంబరాలను సందడిగా చేసుకున్నారు. విద్యార్థులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు.

పట్టణంలోని కాకతీయ టెక్నోస్కూల్లో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.

అంబిటస్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు.

క్రాంతి స్కూల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుపూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.



గజ్వేల్: సింగాటం పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు




రాయపోల్: వడ్డెపల్లిలో బతుకమ్మను నిమజ్జనానికి తీసుకెళ్తున్న విద్యార్థినులు



నంగునూరు: బతుకమ్మను నిమజ్జనానికి తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు



సిద్దిపేట అర్బన్: వికాస్ హై స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

## షాపు షట్టరు పగలగొట్టి రూ.87 వేల చోరీ

చేర్యాల, అక్టోబరు 1: చేర్యాల పట్టణంలోని కీర్తిమెస్ ఎదురుగా ఉన్న విఘ్నేశ్వర నావెల్టీస్ షాపులో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. షట్టర్‌ను ధ్వంసంచేసి లోపలికి చొరబడిన ఆగంతకులు కౌంటర్‌లోని సుమారు రూ.87వేలు నగదు, యాజమాని పర్సును అపహరించుకుపోయారు. మంగళవారం ఉదయం చుట్టుపక్కలవారు గమనించి సమాచారం ఇవ్వడంతో యాజమాని విజయ్‌కుమార్ పోలీసులకు తెలిపారు. ఎస్ఐ నీరేశ్ షాపును పరిశీలించి వేలిముద్రల సేకరణకు క్లూస్‌టీంను రప్పించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఇసుకను తరలిస్తున్న వాహనం స్వాధీనం

బెజ్జంకి, అక్టోబరు 1: మండలంలోని గాగిల్లాపూర్ మోయతుమ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని టాస్క్‌ఫోర్స్, బెజ్జంకి పోలీసులు కలిసి పట్టుకున్నారు. వాహనంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## పట్టణాభివృద్ధికి కృషి: మున్సిపల్ చైర్‌పర్సన్



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్

చేర్యాల, అక్టోబరు 1: చేర్యాల పట్టణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి పేర్కొన్నారు. 14వ ఆర్థికసంఘం నిధులు రూ.5లక్షల వ్యయంతో నాలుగో వార్డు పరిధిలోని శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.10లో సీసీరోడ్డు నిర్మాణం పనులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాధాన్యత క్రమంలో అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సతీశ్, నాయకులు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, కాశెట్టి బాగయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కులగణన పూర్తి చేశాకే.. ఎన్నికలు నిర్వహించాలి

● ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి

తొగుట, అక్టోబరు 1: కులగణన నిర్వహించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి డిమాండ్ చేశారు. తొగుటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక జనాభా కలిగిన బీసీలు కులాల వారీగా జనాభా లెక్కలు లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ గత ఎన్నికల ప్రచారంలో కామారెడ్డిసభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేసి, కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ఎన్నికలు నిర్వహించాలని చూస్తే బీసీ కులాలను ఐక్యం చేసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు లింగం, జి.రాజు, సాగర్, రాజ్‌కుమార్, కర్ణాకర్, టీ.రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'కార్మిక, రైతాంగ సమస్యలను పరిష్కరించాలి'

జగదేవ్‌పూర్, సెప్టెంబరు 1: కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర బీమా చట్టం అమలు చేయాలని, సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డియాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, విద్యా, వైద్య ఖర్చులు ప్రజలను, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు.

## వేరుశనగ సాగుపై అవగాహన



వరి పంటను పరిశీలిస్తున్న డీఏవో రాధిక

జగదేవ్‌పూర్, అక్టోబరు 1: మండలంలోని తిగుల్ రైతు వేదికలో యాసంగిలో వేరుశనగ సాగులో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం శాస్త్రవేత్త రామిరెడ్డి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం శాస్త్రవేత్తలు మంగళవార వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. అలాగే రైతులు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాధిక, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శరణ్య, సమత, భానుప్రకాష్, ఖలీల్, కృష్ణమూర్తి, కిరణ్, రైతులు పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, తిగుల్ గ్రామంలోని వరిపంటను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు.

## ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ

మద్దూరు, అక్టోబరు 1: మండల కేంద్రంలోని రైతువేదికలో నాలుగురోజులగా నిర్వహించిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాసాచారి మాట్లాడారు. కార్యక్రమంలో డీఈఈ కృష్ణ, ఏఈ భూపతి, దివ్య పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

గజ్వేల్, అక్టోబరు 1: గజ్వేల్ పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పఖ్వాడా పేరుతో 15రోజుల పాటు నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలో వైద్య శిబిరం నిర్వహించారు. నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్(ఎన్ఎంవో), సేవాభారతి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించగా, 64మంది రోగులకు వివిధ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వైద్య శిబిరంలో వైద్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనం

ముస్త్యాల జడ్పీఎస్ఎస్‌లో 1991-92లో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. మూడుదశాబ్దాల అనంతరం ఒకచోట చేరి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు.

\- చేర్యాల

## 'మున్సిపాలిటీలో బతుకమ్మ టెండర్లలో అవకతవకలు'

హుస్నాబాద్, అక్టోబరు 1: హుస్నాబాద్ మున్సిపాలిటీ బతుకమ్మ ఏర్పాటు టెండర్లలో అవకతవకలు జరిగినట్లు వార్డు కౌన్సిలర్ గోవింద్ రవి ఆరోపించారు. మంగళవారం రాత్రి విలేకరులతో మాట్లాడారు. ఈ వేడుకలకు సంబంధించిన టెండర్లను కనీసం కౌన్సిలర్లకు తెలుపలేదన్నారు. టెండర్ల ప్రక్రియ గడువు తేదీలు వేయకుండా ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. బతుకమ్మ ఏర్పాట్లలో నాలుగు సంవత్సరాలుగా ఇదే విధానం కొనసాగుతుందని ఆరోపించారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఏర్పుల మహేశ్

చేర్యాల, అక్టోబరు 1: సీఎంఆర్ఎఫ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ కొమురవెల్లి మండల నాయకుడు ఏర్పుల మహేశ్ అన్నారు. కొమురవెల్లి మండలకేంద్రానికి చెందిన పోతుగంటి భిక్షపతికి రూ.25,500, పోసాన్‌పల్లికి చెందిన కొమ్ము ఐలయ్యకు రూ.51వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఆ యన కొమురవెల్లి మండలకేంద్రంలో అందజేశారు. ఆయనవెంట ఎక్కలదేవి నాగరాజు ఉన్నారు.

## పీఆర్టీయూ కార్యదర్శికి సన్మానం

మర్కుక్, అక్టోబరు 1: పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శశిధరశర్మను మండల పీఆర్టీయూ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, మండల పీఆర్టీయూ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కుమార్, మండల పీఆర్టీయూ మాజీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు రమణారావు తదితరులు ఉన్నారు.

## రేపటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

కొండపాక, అక్టోబరు 1: కోరిన కోరికలు తీర్చే రాష్ట్రంలోనే ప్రసిద్ధ మర్పడగ విజయ దుర్గ సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 3 నుంచి 13 వరకు తొమ్మిది రోజులు జరగనున్నాయి. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ తెలిపారు.

## అడ్మిషన్స్ గడువు పెంపు

సిద్దిపేట కల్చరల్, అక్టోబర్ 1: డా. బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పరిధిలోని 2024-25 విద్యా సంవత్సరానికి గానూ డిగ్రీ, పీజీలో అడ్మిషన్ పొందటానికి గడువు పొడిగించినట్లు సిద్దిపేట సెంటర్ రీజనల్ కో ఆర్డినేటర్ ఎం. శ్రద్ధానందం ఓ ప్రకటనలో తెలిపారు.

## అభివృద్ధిలో గ్రామస్థుల పాత్ర కీలకం



సభావేదికను ప్రారంభిస్తున్న ఎంఈవో యాదవరెడ్డి

చిన్నకోడూరు, అక్టోబరు 1: పాఠశాల అభివృద్ధిలో గ్రామస్థుల పాత్ర కీలకమని ఎంఈవో సత్తు యాదవరెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ రిటైర్డ్ ఎంప్లాయిూస్ అసోసియేషన్ వారు నిర్మించిన సభా వేదికను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారన్నారు. అనంతరం విద్యార్థులకు అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి నగదుతో పాటు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, విశ్రాంత ఉద్యోగులు ధర్మయ్య, కిష్టారెడ్డి, అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రతినిధులు దుర్గయ్య, అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి'

దౌల్తాబాద్,అక్టోబరు 1: సమగ్ర శిక్షణ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి క్రమబద్ధీకరించాలిన దౌల్తాబాద్ మండల శాఖ సమగ్రశిక్షణ అధ్యక్షుడు అక్కంరాజు కోరారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మంగళవారం సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్రశిక్షణలో పని చేసే ఉద్యోగులు అందరూ ఐక్యమత్యంతో పోరాటం చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి శారదా, సీఆర్టీలు మంజుల, శిరీష, మమత, సరిత, లావణ్య, ఉన్నత పాఠశాలల సిబ్బంది, మొహన్, మనోహర్, చంద్రం, పెంటయ్య, మల్లేశం, సీఆర్పీలు రాజు, నగేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించిన రాజశేఖర్



తల్లితండ్రులతో రాజశేఖర్

హుస్నాబాద్‌రూరల్, అక్టోబరు 1: హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్‌కు చెందిన కోహెడ కొమ్ముర్య-కోమల దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు రాజశేఖర్ ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో శ్రమించాడు. డీఎస్సీ పరీక్ష రాయడం కోసం ఉద్యోగం మానేసి పరీక్షకు ప్రిపేర్ అయ్యాడు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో సిద్దిపేట జిల్లాలో మొదటి ర్యాంకు సాధించాడు.

● **చేర్యాల:** చేర్యాల మండలం ఆకునూరుకు చెందిన కంతుల సంపత్ స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో 4వ ర్యాంకు, ఎస్‌జీటీ విభాగంలో దప్పు భాస్కర్ 11వ ర్యాంకు సాధించారు. ఇద్దరు పేద వ్యవసాయాధారిత కుటుంబం కావడంతో కొలువులు సాధించడం పట్ల స్థానికులు అభినందించారు. చేర్యాల మండలం నాగపురికి కాట శ్రీశైలం డీఎస్సీ ఫలితాలలో సాంఘీకశాస్త్రం విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం చేర్యాల మండలం రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

# మైనంపల్లి హనుమంతరావుకు మతి భ్రమించింది

● సిద్దిపేట బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట టౌన్: మాట్లాడుతున్ననాయకులు

సిద్దిపేట టౌన్, అక్టోబరు 1: మల్కాజిగిరిలో మైనంపల్లి హనుమంతరావుకు ప్రజలిచ్చిన షాక్ ట్రీట్‌మెంట్‌తో మతిభ్రమించి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు కుంబాల ఎల్లారెడ్డి, కోల రమేష్‌గౌడ్, మెరుగు మహేష్, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, అంజనేయులు మండిపడ్డారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రజలకు సాగునీరందించి తెలంగాణ బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్, హరీశ్‌రావులకే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా మైనంపల్లి తన తీరు మార్చుకుని కేసీఆర్, హరీశ్‌రావులపై ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేని పక్షంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆగ్రహానికి లోనుకాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు లింగం, రాము, యాదగిరి, ప్రశాంత్, నాగరాజు పాల్గొన్నారు.

● **గజ్వేల్:** నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు లేవనెత్తుతున్న కేటీఆర్, హరీశ్‌రావులపై అహంకారంతో అడ్డగోలుగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు.

## గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రింగ్‌రోడ్డును పూర్తి చేయాలి

● గజ్వేల్ బీజేపీ నాయకుల డిమాండ్

గజ్వేల్, అక్టోబరు 1: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రింగ్‌రోడ్డును పూర్తి చేయాలని బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో రింగ్‌రోడ్డును మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాటి బీఆర్ఎస్ నాయకుల బానిసత్వపు మనస్తత్వంతో రింగ్‌రోడ్డు పెండింగ్‌లో పడిందన్నారు. కాంగ్రెస్ నాయకుల పరిస్థితి అదే విధంగా ఉందని, పదవుల కోసం పైరవీలు తప్ప అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## ఆశా వర్కర్ల విధుల బహిష్కరణ



వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశాలు

రాయపోల్, అక్టోబరు 1: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు విధులకు హాజరుకాబోమని ఆశావర్కర్లు మంగళవారం రాయపోల్ వైద్యాధికారి మహారాజుబల్లాకు సమ్మె నోటీసు అందజేశారు. నెలకు రూ. 18వేలు వేతనం ఇవ్వాలని, ఆశావర్కర్లు మరణిస్తే రూ. 25లక్షలు పరిహారం చెల్లించాలని, హెల్త్‌కార్డులు, ప్రమోషన్లు కల్పించాలని పేర్కొన్నారు. అప్పటివరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## 'బీఎస్ఎన్ఎల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

సిద్దిపేట టౌన్, అక్టోబరు1: అతి తక్కువ ధరకే బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న మొబైల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సబ్ డివిజనల్ ఇంజనీర్లు చిట్టిపాక రవీందర్, పెంజర్ల మోహన్‌రెడ్డి, వెంగళ రాజ్‌కుమార్, కడవేర్గు శ్రీకాంత్ తెలిపారు. బీఎస్ఎన్ఎల్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సంస్థ ఉద్యోగులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జూనియర్ టెలికామ్ అధికారులు ఇప్ప ముత్తయ్య, పెద్దసాయిగారి లింగం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలి: ధర్మయ్య



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోహెడ, అక్టోబరు 1: హుస్నాబాద్‌లో ఈనెల 7న నిర్వహించే బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య కోరారు. కోహెడలో మంగళవారం బతుకమ్మ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. హుస్నాబాద్‌లో నిర్వహించే బహుజన బతుకమ్మకు మంత్రి పొన్నం ప్రభాకర్, అరుణోదయ సంస్థ అధ్యక్షురాలు విమలక్క హాజరవుతున్నారని తెలిపారు కార్యక్రమంలో నిర్వాహణ కమిటీ సభ్యులు ఎం అనిల్, దండి లక్ష్మి, శ్రీదేవి, లక్ష్మణ్, సమ్మయ్య, బస్వరాజ్ శంకర్, జగన్‌రెడ్డి, సుధాకర్, జయరాజ్, రవి, చక్రపాణి తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ వాడకంతో సమస్యలు

● ఎంపీడీవో రామ్మోహన్

మద్దూరు, అక్టోబరు 1 : ప్లాస్టిక్ వాడకంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఎంపీడీవో రామ్మోహన్ తెలిపారు. మండలంలోని వల్లంపట్లలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించే వరకు మహిళా సంఘాల సభ్యులు ఉద్యమించాలని సూచించారు. కార్యక్రమంలో సెక్రటరీ కిరణ్, ఫీల్డు అసిస్టెంట్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా యువజనోత్సవాల్లో తృతీయ..



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి

చేర్యాల, అక్టోబరు 1: 2024-25 జిల్లా యువజనోత్సవాలు సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వివిధ ప్రదర్శనలు చేపట్టి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లా తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు.

# భద్రతాభావం కలిగించేందుకే 'కమ్యూనిటీ కాంటాక్ట్'

● సిద్దిపేట ఏసీపీ మధు

● పుల్లూరులో కాగితాలు లేని 50 బైక్‌లు స్వాధీనం



తనిఖీల వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ మధు

సిద్దిపేట రూరల్, అక్టోబరు1: ప్రజల రక్షణ, ప్రజల్లో భద్రతాభావం కలిగించేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట ఏసీపీ మధు తెలిపారు. సిద్దిపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుల్లురులో మంగళవారం సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుల్లూరులో జరిపిన తనిఖీల్లో ఎలాంటి డాక్యుమెంట్లు లేని 50 బైక్‌లు, బెల్ట్‌షాపులో అక్రమంగా నిల్వ ఉన్న రూ. 13వేల మద్యం, ప్రభుత్వం నిషేధించిన రూ.3వేల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నార్కోటిక్ డాగ్స్‌తో అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందివ్వాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి విక్రయించినా, ఎవరైనా సేవించినా పోలీసులకు తెలపాలని సుచించారు. కార్యక్రమంలో సీఐలు శ్రీను, ఉపేందర్, శ్రీనివాస్, విద్యాసాగర్, ఎస్ఐ లు అపూర్వరెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు: ప్రిన్సిపాల్ శ్రీనివాస్




మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్

చిన్నకోడూరు, అక్టోబరు 1: చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నరసింహచారి, నాగేందర్, రవి, కృష్ణ, వెంకటకృష్ణ, ప్రసాద్, సునీత, కరుణాకర్‌రెడ్డి, సౌమ్య, స్వామి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.